# శారీరక నిగ్రహం, టైమ్ అవుట్ మరియు ఐసోలేటెడ్ టైమ్ అవుట్ బిల్ ఆఫ్ రైట్స్

**ఈ హక్కుల బిల్లు తల్లిదండ్రులు మరియు సంరక్షకులకు శారీరక నిగ్రహం, టైమ్ అవుట్ మరియు ఐసోలేటెడ్ టైమ్ అవుట్ (RTO) యొక్క వినియోగానికి సంబంధించిన అవసరాలు మరియు హక్కుల యొక్క అవగాహణ నిస్తుంది. RTOని చివరి ప్రయత్నంగా ఉపయోగించాలి మరియు ఎప్పుడైతే తీవ్రమైన శారీరక హాని మరియు ప్రమాదం పొంచి ఉన్నప్పుడు. ఈ గైడ్‌లో అందించబడిన సమాచారం సమగ్రమైనది కాదు మరియు అన్ని చట్టాల యొక్క పూర్తి వివరణను కలిగి ఉండదు. అయినప్పటికీ, తల్లిదండ్రులు మరియు సంరక్షకులు తమ పిల్లల భద్రత మరియు శ్రేయస్సు కొరకు RTO ఉపయోగించేటప్పుడు వారి హక్కుల గురించి తెలుసుకోవాలి.**

## తెలుసుకోవాల్సిన నిబంధనలు

- **ఔషధ నియంత్రణ:** విద్యార్థి ప్రవర్తనను నిగ్రహించడానికి లేదా విద్యార్థి కదలికను నిగ్రహించడానికి మందులను ఉపయోగించడం.*
- **రాబోయే ప్రమాదం:** ఒక విద్యార్థి తనకు లేదా ఇతరుల యొక్క భద్రత మరియు శ్రేయస్సుకు ప్రమాదం కలిగించే పరిస్థితి మరియు తక్షణ శారీరక హాని కలిగించే అవకాశం ఉంది.
- **ఐసోలేటెడ్ టైమ్ అవుట్:** పెద్దల పర్యవేక్షణ లేకుండా టైం అవుట్ గదిలో లేదా తరగతి వెలుపల ఉన్న గదిలో లేదా ఇతర ఎన్‌క్లోజర్‌లో ఒంటరిగా విద్యార్థిని అసంకల్పిత నిర్బంధంలో ఉంచడం.
- **యాంత్రిక నియంత్రణ:** విద్యార్థి కదలికను పరిమితం చేసే లేదా నిరోధించే పరికరాలను ఉపయోగించడం.*
- **శారీరక నియంత్రణ:** విద్యార్థి కదలికను ఆపడం లేదా పరిమితం చేయడం.
- **ప్రోన్ నియంత్రణ:** విద్యార్థిని ముఖం క్రిందికి ఉంచి, కదలికను నిరోధించడానికి శరీరానికి శారీరక ఒత్తిడిని ప్రయోగించే శారీరక నియంత్రణ.*
- **టైం అవుట్:** పాఠశాల రోజులో కొంత భాగం తాళంవేయని గదిలో కొద్దిసేపు గదిలో శిక్షణ పొందిన పెద్దవారితో సహవిద్యార్థుల నుండి దూరంగా ఉంచి విద్యార్థిని అసంకల్పితంగా పర్యవేక్షించడం.

## RTO ప్రమాణాలు

| RTO ఎప్పుడు ఉపయోగించవచ్చు అంటే: | RTO ఎప్పుడు ముగించాలి అంటే: | RTO ఎప్పుడు వాడకూడదు అంటే: |
|---|---|---|
| ✓ మీ బిడ్డ ప్రవర్తన తనకు తీవ్రమైన శారీరక హాని కలిగించవచ్చు లేక ఇతరులకు.<br>✓ RTOని ఉపయోగించే ముందు పాఠశాల ఇతర పద్ధతులలతో మీ బిడ్డను శాంతింపజేయడానికి ప్రయత్నించింది.<br>✓ RTOని ఉపయోగించకుండా మీ బిడ్డకు ఎటువంటి ఆరోగ్య పరమైన కారణాలు లేవు.<br>✓ RTOను ఉపయోగించే మరియు పర్యవేక్షించే సిబ్బంది శిక్షణ మరియు సర్టిఫికేట్ పొంది ఉన్నారు. | ✓ మీ పిల్లవాడు ప్రశాంతంగా ఉన్నాడు మరియు ఇకపై తనకు లేదా ఇతరులకు తీవ్రమైన శారీరక హాని కలిగించే ప్రమాదం ఉండదు.<br>✓ మీ బిడ్డ ఊపిరి పీల్చుకోలేకపోతున్నారని చెప్పారు.<br>✓ మీ బిడ్డ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని సిబ్బంది గుర్తించారు. | ✓ మీ పిల్లలకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి మరియు RTOని ఉపయోగించడం వల్ల మీ పిల్లలకు హాని కలుగుతుంది.<br>✓ మీ బిడ్డ సూచనలను అనుసరించలేదు.<br>✓ మీ పిల్లవాడు మాటలతో అగౌరవ పరిచాడు లేదా మొరటుగా ఉన్నాడు.<br>✓ మీ బిడ్డ తిట్టాడు.<br>✓ మీ బిడ్డ వస్తువులను పాడు చేసేందుకు ప్రయత్నించాడు.<br>✓ పాఠశాల సిబ్బంది మీ బిడ్డను శిక్షించాలనుకుంటున్నారు. |

*ఇల్లినాయిస్ ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర పాఠశాలల్లో ఉపయోగించడానికి అనుమతి లేదు.

Illinois State Board of Education

isbe.net

జులై 2022

## టైమ్ అవుట్ లేదా ఐసోలేటెడ్ టైమ్ అవుట్‌లో ఉన్నప్పుడు విద్యార్థి హక్కులు

- గది చట్టం యొక్క అన్ని భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండాలి. తలుపులకు తాళాలు వేయరాదు మరియు ద్వారానికి అడ్డంగా ఎలాంటి ఫర్నిచర్ లేదా ఇతర వస్తువులు ఉంచకూడదు.
- టైమ్ అవుట్ సమయంలో, విద్యార్థితో పాటు పెద్దలు తప్పనిసరిగా గదిలోనే ఉండాలి.
- పర్యవేక్షిస్తున్న పెద్దలకు విద్యార్థి నుండి తీవ్రమైన శారీరక హాని కలిగే ప్రమాదంలో ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థిని ఐసోలేటెడ్ టైమ్ అవుట్ లో ఉంచవచ్చు. పెద్దలు గది బయట ఉండాలి.
- టైం అవుట్ లేదా ఐసోలేటేడ్ టైం అవుట్ సమయంలో, విద్యార్థి తప్పనిసరిగా బాత్రూమ్ ఉపయోగించ డానికి లేదా క్రమం తప్పకుండా వేసుకోవలసిన ఔషధ తీసుకోవడానికి అనుమతించాలి.
- టైం అవుట్ లేదా ఐసోలేటేడ్ టైం అవుట్, మధ్యాహ్న భోజన లేదా నియమిత అల్పాహార సమయంలో ఉంటే విద్యార్థికి ఆహారం లేదా పానీయం తప్పనిసరిగా అందించాలి.
- దుస్తులు వాటి స్థానంలో ఉండాలి. తనకు లేదా ఇతరులకు గాయాలు అయ్యే ప్రమాదకర వస్తువులను మాత్రమే తీసివేయాలి.
- సిబ్బంది విద్యార్థిని ఎప్పుడూ ఒంటరిగా వదలకూడదు. విద్యార్థి ప్రశాంతంగా ఉన్నారని మరియు తరగతికి తిరిగి వెళ్లగలరని నిర్ధారించుకోవడానికి వారు విద్యార్థిని నిరంతరం గమనిస్తూ ఉండాలి.

## RTO ఈవెంట్ తర్వాత తల్లిదండ్రుల/గార్డియన్ హక్కుల బిల్లు

1. **ఉత్తర్వు**
RTO గురించి అదే రోజున పాఠశాల మీకు తెలియజేయడానికి ప్రయత్నించాలి.

2. **వ్రాతపూర్వక వివరణ**
**ఒక రోజులో** (వారాంతం లేదా సెలవుదినం అయితే మరుసటి రోజు), మీరు సంఘటన గురించి వ్రాతపూర్వక వివరణను అందుకోవాలి.

3. **కలిసే హక్కు**
**రెండు రోజుల గడువులో**(వారాంతం లేదా సెలవుదినం అయితే మరుసటి రోజు), సమావేశాన్ని నిర్వహించే హక్కు గురించి మీకు తెలియజేయాలి. మీ అభ్యర్థన చేసిన రెండు రోజుల తర్వాత సమావేశం జరగాలి. మీరు వ్యక్తిగతంగా, ఫోన్ ద్వారా లేదా నేరుగా కలువవచ్చు.

4. **సమావేశం**
సమావేశంలో, ప్రతి ఒక్కరూ ఏమి జరిగిందో మరియు ఏమి చేయవచ్చు అనే దాని గురించి మాట్లాడాలి. మీరు ప్రశ్నలు అడగవచ్చు, సూచనలు ఇవ్వవచ్చు మరియు మీ పిల్లలకు ఏది ఉత్తమంగా అనిపిస్తుందో పంచుకోవచ్చు. భవిష్యత్తులో RTO సంఘటనలు నిరోధించడమే లక్ష్యం.

5. **సమావేశ గమనికలు**
సమావేశ గమనికల కాపీని మీకు తప్పనిసరిగా అందించాలి.

## ఫిర్యాదును ఎలా దాఖలు చేయాలి?

RTO సంఘటన సమయంలో మీ పిల్లల హక్కులు ఉల్లంఘించ బడినట్లు మీరు భావిస్తే, మీరు RTO రాష్ట్ర ఫిర్యాదును దాఖలు చేయవచ్చు. RTO సంఘటన జరిగిన ఒక సంవత్సరంలోపు ఫిర్యాదు దాఖలు చేయాలి. ఫిర్యాదును దాఖలు చేయడానికి ఎటువంటి రుసుము లేదు మరియు మీకు న్యాయవాది అవసరం లేదు. ఫిర్యాదును దాఖలు చేయడానికి లేదా సహాయాన్ని అభ్యర్థించడానికి, మీరు ఇల్లినాయిస్ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ని 217-785-5585పై సంప్రదించవచ్చు లేదా restrainttimeout@isbe.net. ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

RTO నిబంధనలు మరియు ఇతర మార్గదర్శకాల కొరకు, లింకులు మరియు సహాయ వినియోగం గురించి మరింత సమాచారం కోసం, దయచేసి ISBE RTO వెబ్‌పేజీ లేదా QR కోడ్‌ని స్కాన్ చేయండి.